# గట్టిగా అనుకో అయిపోద్ది!

డా॥ ఆర్.బి. అంకం

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | ‘రెండు కళ్ల సిద్ధాంతం’ ఇక్కడ వర్కవుట్ అవుతుంది | 13 |
| 2. | ఈ మార్పుతో ‘తుప్పు’ వదిలిపోతుందా? | 16 |
| 3. | మాల్యాకో లెక్క... మాకో లెక్కా?? | 20 |
| 4. | స్మార్ట్ ఫోన్‌ను ఇలా వాడుకుంటే చదువులో మీరే నంబర్ వన్! | 23 |
| 5. | వారసత్వపు ఉద్యోగాలు సబబేనా? | 28 |
| 6. | వేలిముద్రల నుంచి వేలిముద్రల వరకూ.. | 31 |
| 7. | కర్షకుల తయారీలో క్యాంపస్‌లు | 34 |
| 8. | స్మార్ట్‌గా వాడకుంటే స్మాష్ కావాల్సిందే! | 38 |
| 9. | జీతో దునియా ముట్ఠీ మేఁ | 41 |
| 10. | యూఎస్‌ఏ టూ యూఎస్‌ఏ | 44 |
| 11. | టోకున టోకరా తినకండి | 48 |
| 12. | చూడు పిన్నమ్మా... పాడు పిల్లోడు | 51 |
| 13. | మీలో ఎవరు కోటీశ్వరుడు? | 54 |
| 14. | ఆ విషయంలో చిరంజీవి, కేసీఆర్ లే ఆదర్శం | 57 |
| 15. | మాతృభాషలో పరీక్షలు రాస్తే ‘కలెక్టర్లు’ కారా? | 60 |
| 16. | జీతం ముఖ్యమా? జీవితం ముఖ్యమా? | 63 |
| 17. | ఇక్కడ ఆడవాళ్లు కొంచెం ‘తక్కువ సమానం’ | 66 |
| 18. | ‘బీరు’ భారత పౌరులు | 69 |
| 19. | ‘బాహుబలి’ని మించిన హీరోలు ఉన్నారు | 72 |

| | | |
|---|---|---|
| 20. | కలాం మళ్లీ పుట్టినా ఈ 'కడ' గండ్లు పోయేనా? | 75 |
| 21. | పవన్ కల్యాణ్ 'గో బ్యాక్!' ఎందుకంటున్నాడు? | 78 |
| 22. | పవన్ కల్యాణ్... కేసీఆర్ ను చూసి నేర్చుకో! | 81 |
| 23. | పెళ్లి నలభైలో.. కెరీర్ కంపెనీలో..పిల్లలు ఫెర్టిలిటీ సెంటర్‌లో.. | 85 |
| 24. | చంద్రబాబు చెప్పింది నిజమేనా.. వాళ్లకు నోబెల్ ప్రైజ్ ఇవ్వొచ్చా? | 88 |
| 25. | బీర్లు హెల్త్ డ్రింక్స్‌గా మారిన ప్రపంచంలో జాగ్రత్త పడాల్సింది ఎవరు? | 91 |
| 26. | ఫేస్‌బుక్.. ట్విట్టర్.. ఓ అవాస్తవం | 95 |
| 27. | ముఖం చాటేస్తే మార్కెట్లో ఉండరు | 99 |
| 28. | 'భజన' బృందాన్ని నమ్ముకుంటే నిమజ్జనమే! | 102 |
| 29. | బీ కేర్‌ఫుల్! పిల్లలను కబళించే 'పిశాచాలు' ఉన్నాయి | 105 |
| 30. | భగవద్గీతపై ప్రమాణం చేసి 'నిజాలు' చెప్పుకుందాం | 109 |
| 31. | చాందినీజైన్ హత్యలో నిజమైన 'దోషులు' ఎవరు? | 112 |
| 32. | ట్రెండ్ సెట్ చేయాలంటే, ట్రెండ్ ఫాలో కావాల్సిందే! | 116 |
| 33. | సక్సెస్‌కు షార్ట్ కట్ 'స్టార్టప్' | 119 |
| 34. | ఈ 'మూడు సింహాల కథ' చదివితే మీ లైఫ్ మారిపోతుంది! | 122 |
| 35. | కంప్లైంట్స్ బాక్స్ కావొద్దు | 126 |
| 36. | అమ్మాయిల భయానికి వాళ్లే కారణం | 129 |
| 37. | ''బహుళ'' బాహుబలి | 132 |
| 38. | 24. ''టైం మిషన్'' | 135 |
| 39. | %90 ప్రాక్టికల్స్ ఇక్కడ.. %90 థియరీ అక్కడ | 139 |
| 40. | ఎంత మంది ఉన్నారన్నది కాదు.. ఎవడు ఉన్నాడన్నదే ముఖ్యం! | 142 |
| 41. | నా చావు నేను చస్తా.. నీకెందుకు? | 145 |
| 42. | సూటిగా, సుత్తిలేకుండా చాగంటి వారిలా.. | 148 |

43. 'లైట్ తీస్కో'.. లేకుంటే లైఫే పోతుంది! 151
44. 'వాయిదా'ను వాయిదా వేయండి! 154
45. బాబూమోహన్.. అజారుద్దీన్.. నారాయణ 157
46. కారు షెడ్‌లో, అమ్మాయి బెడ్‌లో.. ఇదేనా సంస్కృతి? 161
47. వైఎస్ఆర్, చంద్రబాబులకు దానివల్లే ప్రత్యేకమైన గుర్తింపు 165
48. రజనీకాంత్, అబ్దుల్ కలాం, చిరంజీవి.. అందరూ ఇంతే 169
49. రిలేషన్స్ బాగుంటే రివ్వున దూసుకెళ్తారు 172
50. ఈ 5 విషయాలు చదివితే 'ప్రతీ ఫ్రెండూ అవసరమేరా' అంటారు 175
51. రహదారిలో స్పీడ్ బ్రేకర్లే మార్గదర్శకాలు 178
52. హారన్‌కు, మీ వ్యక్తిత్వానికి ఉన్న లింక్ ఏమిటో తెలుసా?? 181
53. సభ్యసమాజానికి ఏం మెసేజ్ ఇద్దామనుకుంటున్నారు 185
54. గట్టిగా అనుకో.. అయిపోద్ది! 189
55. సంపూర్ణవ్యక్తిగా ఎదగాలంటే మీకు ఈ '6 గోల్స్' ఉండాల్సిందే 193
56. ఒక 'ముసుగు మనిషి' కథ 196
57. ఆ సన్నని గీతను గుర్తిస్తే మీదే విజయం 199
58. శ్మశాన నిశ్శబ్దమే నిజమైన క్రమశిక్షణా 202
59. నిన్ను నువ్వు తెలుసుకోవడమే విజయం 206
60. లైఫ్ కంప్లైంట్స్ బాక్స్ కాదు... 'మ్యాజిక్ బాక్స్' 209
61. 'పార్కింగ్' కరెక్ట్‌గా ఉంటే లైఫ్ కరెక్ట్‌గా ఉన్నట్టే!! 212

## ‘రెండు కళ్ల సిద్ధాంతం’ ఇక్కడ వర్కవుట్ అవుతుంది

**యు**వత అనే పునాది పైనే ఒక దేశ భవిష్యత్తు నిర్మాణం ఆధారపడి ఉంటుంది. పునాది నిర్మాణం దృఢంగా ఉండాలంటే నాణ్యమైన సిమెంట్, ఇసుక ఎంత అవసరమో, దేశపు నిర్మాణానికి విజ్ఞానవంతులైన యువత కూడా అంతే ముఖ్యం. ఇందులో ఏ మాత్రం తేడా వచ్చినా దేశపు పునాదులు కదిలిపోతాయి. ఈ బలమైన పునాదులను నిర్మించే బృహత్తర బాధ్యతలో ఉపాధ్యాయుడిదే కీలకపాత్ర. ఒక నిర్మాణ రంగ నిపుణుడిలా దేన్ని ఎంత మోతాదులో వాడాలో అంతే వాడుతూ, అత్యంత శ్రద్ధతో తన పని చేసినప్పుడే బలమైన పునాదులు తయారవుతాయి. అభివృద్ధి సాధించిన ఏ దేశాన్ని చూసినా మనకు ఇదే విషయం స్పష్టమవుతుంది. ఒక మంచి విద్యార్థి తయారు కావడంలో ఉపాధ్యాయునిలోని మానవతాకోణం ప్రధానపాత్ర పోషిస్తుంది. విద్యార్థులను టీచర్ చూసే దృక్కోణంలో మార్పు వచ్చినప్పుడు అద్భుతమైన ఫలితాలు వస్తాయి.

### విభిన్నప్రవాహాల సంగమం తరగతి గది

వర్షాకాలంలో వరద వచ్చినప్పుడు నదిలోకి రకరకాల ప్రవాహాలు వచ్చి కలుస్తుంటాయి. వాటి వాటి మార్గాలను అనుసరించి అందులో కొన్ని ప్రవాహాలు మురికిగానూ, కొన్ని అత్యంత స్వచ్ఛంగానూ ఉంటాయి. అయితే ఎటువంటి ప్రవాహం వచ్చినా నదీమతల్లి అక్కున చేర్చుకుంటుంది. మురికినీళ్లని అసహ్యించుకోకుండా, మంచినీళ్లని నెత్తిన పెట్టుకోకుండా అన్నింటిని ఒకేలా చూస్తూ, తనలో కలిపేసుకుంటుంది. తరగతి గదిలో కూడా విభిన్ననేపథ్యాలున్న విద్యార్థులు ఉంటారు. అందులో ధనవంతులు, పేదవారు, తెలివైనవారు, తెలివితక్కువవారు ఇలా రకరకాల స్థాయి కలిగిన విద్యార్థులు ఉంటారు. వీరందర్నీ ఎటువంటి భేదభావం లేకుండా